## దుర్గామాతకు జెడ్పీ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు



ఊరేగింపులో పాల్గొన్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి

మదనాపురం, అక్టోబర్ 25 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో హిందూవాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో మహిళలతో కలిసి కోలాటం వేసి చిన్నారుల్లో ఉత్సాహం నింపారు. కొత్తపల్లి సమీపంలోని రామన్‌పాడు వెనుక జలాలలో అమ్మవారి విగ్రహాన్ని నిమ్మజనం చేశారు. అనంతరం మహిళలు స్వర్ణాసుధాకర్‌రెడ్డిని సన్మానించారు. సర్పంచ్ రాంనారాయణ, శంభు వెంకట్ ప్రసాద్ కలిసి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జ్ఞానేశ్వర్, అర్చకులు గోపిస్వామి గాయత్రి దంపతులు, సుకన్య, శ్రీలత, ప్రవళిక, జగదీశ్వరీ, తిరుపతమ్మ, భాగ్య, కొత్తకోట రెడ్డి సంఘం మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## వైభవంగా శోభాయాత్ర



కన్యకాపరమేశ్వరీదేవికి పల్లకీ సేవ నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

కొత్తకోట, అక్టోబర్ 25: పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ మాత ఊరేగింపు మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. దేవీ నవ రాత్రోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారిని వివిధ రూపాల్లో అలంక రించారు. అమ్మవారిని సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించి మహిళలు కోలాటాలు, నందికోళ్ల సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రకాంత్, గుంతమల్లేశ్, రాజు, విజయ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

భూత్పూర్, అక్టోబర్ 25: మున్సిపాలిటీ పరిధిలోని 1వవార్డులో బీఆర్‌ఎస్ నాయకుడు శంకర్‌నాయక్ తండ్రి జగ్యనాయక్ మంగళవారం రాత్రి మృతి చెందాడు. బుధవారం మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట కో ఆప్షన్ అజీజ్, బీఆర్‌ఎస్ నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, అశోక్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, తిరుపతయ్య, మహమూద్ తదితరులు ఉన్నారు.

## దేవరకద్రలో ముమ్మర తనిఖీలు

దేవరకద్ర, అక్టోబర్ 25: మండల కేంద్రంలోని అంతరాష్ట్ర రహదారిపై భూత్పూర్ సీఐ రామకృష్ణ, దేవరకద్ర ఎస్సై వెంకటేశ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎన్నికల నేపథ్యంలో ఎవరూ. రూ.50 వేలకు మించి తీసుకె ళ్లొద్దన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

భూత్పూర్, అక్టోబర్ 25: మండలంలోని మద్దిగట్ల గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. కార్యకర్తలందరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీకి సంబంధించిన కార్య కలాపాలను సజావుగా నిర్వహించేందుకు కార్యాలయం అవసరమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు నర్సింహగౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, నర్సింహారెడ్డి, మహమూద్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

దేవరకద్ర, అక్టోబర్ 25: సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎంపీటీసీ తిరుపతయ్య, సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు.జీన్గురాల గ్రామంలో ఎంపీటీసీ తిరుపత య్య, సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి గడపగడపకు వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో, సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల చేసిన అభివృద్ధిని ప్రజలకు వివారించారు. వచ్చే ఎన్ని కలో ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కె ట్ కమిటీ డైరక్టర్ భాస్కర్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నర్సిం హరెడ్డి, నాయకులు రాములు గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

### బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పేదలకు వరం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 25: బీఆర్‌ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టో పేదలకు వరమని ఆపార్టీ నాయ కులు అన్నారు. కౌకుంట్ల, చిన్న చింతకుంట మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్య క్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

కొత్తకోట, అక్టోబర్ 25: మండలంలోని పాలెం, నిర్వేన్ గ్రామాల్లో బుధవారం జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్ని కల మ్యానిపెస్టోను మహిళలకు, రైతులకు వివరించారు. రాష్ట్రంలో 93 లక్షల మంది రేషన్‌కార్డు దారులకు బీమా సౌకర్యం, సౌభాగ్య లక్ష్మి కింద రూ.3వేలు, రూ. 400లకే సిలిండర్, రైతులకు రైతుబంధు పెంపు వంటి పథకాలను వివరించారు. కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డిని లక్షా మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, సర్పం చుల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీను, అల్లభాష, రామకృష్ణ, మైబు, అలీం తదితరులు పాల్గొన్నారు.

### హ్యాట్రిక్ విజయం తథ్యం..

మదనాపురం, అక్టోబర్ 25 : దేవరకద్ర నియోజక వర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని పార్టీ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి అన్నా రు. బుధవారం మండలంలోని గోవిందహళ్లి, దంతనూరు, శంకరమ్మపేట గ్రామాల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మండల నాయకులు విస్తృత ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి , సం క్షేమ పథకాలను వివరిస్తు, కారుగుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అం దించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా జయంతి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన దేవరకద్ర నియో జక వర్గాన్ని, 2014 తరువాత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని, చేసిన అభివృద్ధి మన కళ్ల ముందే కనిపిస్తుంద న్నారు. ప్రతి గ్రామానికి కోట్ల రూపా యల నిధు లు తెచ్చి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి సున్న ఆయ నను మరోసారి భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ కృష్ణయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ వెంక ట్‌నారాయణ, రైతుబంధు జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, మండల కో ఆర్డినేటర్ హనుమాన్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మాసన్న, మాజీ అధ్యక్షుడు రాములు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మండల ప్రచార కార్య దర్శి ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగన్న యాదవ్, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మహేశ్, మురళి, రమేశ్, విష్ణు, కృష్ణ,ఆయా గ్రామాల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మూసాపేట మండలంలో...

మూసాపేట, అక్టోబర్ 25 : నియో జకవర్గ అభివృద్ధి కో సం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి ని మరో సారి భారీ మెజార్టీతో గెలింపించుకుందామని జెడ్పీటీసీ ఇంద్రయ్యాసాగర్ అన్నారు. మూసా పేట మం డలంలోని పోల్కంపల్లి గ్రామంలో బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు చంద్రశేఖర్, శ్రీనివా సులు, ఉపసర్పంచ్ మధు, గూపని కొండయ్య, జమీర్, నర్సింహులు గౌడ్, అనిల్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణ, అంజనేయులు తదతరులు పాల్గొ న్నారు.

### అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 25 : అడ్డాకుల మండ లంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తు న్నారు. అడ్డాకుల మండల కేంద్రంతో పాటు, పెద్ద మునగ ల్‌చేడ్, పోన్నకల్, కందూరు. రాచాల, కాటవరం, గుడి బండ, చిన్నమునగల్‌చేడ్ తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ అధినేత ముఖ్య మంత్రి కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోను వి వరిస్తూ, బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే కలిగే లాభాలను వివరిం చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నల్లమద్ది రాజ శేఖర్‌రెడ్డి, ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్య క్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.



కొత్తకోట మండలం నిర్వేన్‌లో ప్రచారం చేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్, ఎంపీపీ



పోల్కంపల్లిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, నాయకులు



దేవరకద్ర మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మదనాపురం మండలంలో..



అడ్డాకులలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కౌకుంట్ల మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు